నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
సోమవారం 25 డిసెంబరు 2023 పేజీలు 8


28 నుండి జనవరి 6, 2024 వరకు..

# 'ప్రజాపాలన' కార్యక్రమం

- ప్రతిరోజు 2 గ్రామ పంచాయతీలు, 2 మున్సిపల్ వార్డులు కవరయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి
- ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలకు సంబంధించి "ప్రజాపాలన" కార్యక్రమం
- "ప్రజాపాలన"లో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ వెల్లడి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఆదివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ సచివాల యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించిన అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టర్ ప్రజాపాలన నిర్వహణ విషయమై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా పాలన నిర్వహణపై సూచనలను ఇస్తూ 28వ తేదీ నుండి జనవరి 6,2024 వరకు ప్రతిరోజు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా గ్రామసభలు నిర్వహించాలని, సెలవుదినాలు, జనవరి 1 తప్ప, తక్కిన అన్నిరోజులలో గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని, అలాగే మండలానికి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ఒక గ్రామ పంచాయతీలో, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు మరో గ్రామ పంచాయతీలో, అలాగే మున్సిపల్ వార్డులలో సైతం కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను తీసుకోవాలని, ఈ దరఖాస్తులన్నింటిని డిజిటలైజ్ చేయడం జరుగుతుందని, దరఖాస్తులు స్వీకరించిన తర్వాత రిజిస్టర్లో నమోదు చేసుకొని, దరఖాస్తుదారకు రసీదు సైతం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు మండలంలో తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందాన్ని, ఎంపీడీవో అధ్యక్షతన మరో బృందాన్ని ఏర్పాటు చేయాలని,



2లో

ప్రజల చెంతకు..

# ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

ఉదయం 7.30గంటలకే వార్డుల సందర్శన

**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికై 20 రోజుల వ్యవధిలోనే ప్రజల ప్రజల నివాసాల దగ్గరికి వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వారి ఆధార అభిమానులను చురగొన్నారు పెటమున్సిపాలిటీలో ఆదివారం ఉదయం 7.30 గంటలకు స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి వార్డుల పర్యటనకు శ్రీకారం చుట్టారు. ముచ్చపాటిలోని ఒకటి, రెండు, మూడో వార్డులో ఎమ్మెల్యే పర్యటించారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, చిట్టెం అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానంగా ఆయా వార్డుల్లో నీటి సమస్యతో పాటు తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యేకు ప్రజలు వివరించారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలను

# అందరికీ అందించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందించాలి అని అన్నారు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు. ఆదివారం హన్వాడ మండల కేంద్రము లో ని రైతు వేదిక దగ్గర జరిగిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీముబారక్ చెక్కు ల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా నియోజకవర్గం ప్రజలంతా నా మనుషులే, అందరం కలిసి హన్వాడ ను అవినీతి రహితంగా అభివృద్ధి చేసుకొందాం అని ఆయన పిలుపునిచ్చారు. హన్వాడ వారికి ఆవేశం ఎక్కువ అలాగే ప్రేమ కూడా ఎక్కువే అని ఆయన చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. హన్వాడ మండలానికి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసుకొందాం అని ఆయన అన్నారు. అన్ని రకాల శాఖాధికారులు వారివారి శాఖలకు చెందిన సమస్యలు తన దృష్టికి తీసుకొని రావాలని తగు విధమైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. వచ్చే 5 సంవత్సరాల కాలంలో హన్వాడ ను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపాలని దానికోసం అందరూ పనిచేయాలని ప్రజలను, అధికారులను, ప్రజాప్రతినిధులను ఆయన కోరారు. ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేసుకొందాం అని, అలాగే మండలం లోని ప్రతి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు నింపేందుకు తగువిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హన్వాడ గ్రామ సర్పంచ్ రేవతి సత్యం , యంపిపి బాలరాజు , జెడ్పీటీసీ విజయ నిర్మల , తాహసిల్దార్ కిష్టానాయక్ , యంపిడిఓ ధనుంజయ గౌడ్ , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

- రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృతి





**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని బొంద కుంట స్టేజి సమీపంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం కటక్ జిల్లాకు చెందిన కసంత్ కుమార్ నేవీ ఉద్యోగి విశాఖపట్నం కు ట్రాన్సఫర్ కావడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి విశాఖపట్నంకు వెళ్తుండగా మరో కారు హైదరాబాద్ నుండి కర్ణాటక లోని సైదాపూర్ కు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఒడిశా కు చెందిన ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు కర్ణాటక రాష్ట్రం సైదపూర్ కు చెందిన వారు మృతుల్లో ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు.



## 'ప్రజాపాలన' కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

మండలాలలో ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉంటే ఎక్కువ టీములు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 25 మధ్యాహ్నం 12 గంటల్లోగా షెడ్యూల్ సమర్పించారని ఆదేశించారు. గ్రామసభల నిర్వహణలో భాగంగా ముందుగానే రూపొందించిన దరఖాస్తులను లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఇంటికో దరఖాస్తు చొప్పున ఇవ్వాలని, 6 గ్యారెంటీలకు సంబంధించి లబ్ధిదారులకు ఏమి అవసరం ఉందో దరఖాస్తులో నింపి సిద్ధంగా పెట్టుకునేలా లబ్ధిదారులకు చెప్పాలని, అనంతరం దరఖాస్తులను తిరిగి తీసుకోవాలని చెప్పారు. గ్రామసభలో ప్రతి టీం లో 8 నుండి 10 మంది సిబ్బందిని నియమించాలని ,8 నుండి 10 కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్రామసభ అయిపోయిన తర్వాత గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు గ్రామంలో మిగిలిపోయిన వారి నుండి దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. అదేవిధంగా అర్బన్ ప్రాంతాలలో సైతం దరఖాస్తులను స్వీకరించాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఆయా పథకాల గురించి ముందే వివరించాలని, గ్రామసభ నిర్వహణ సందర్భంగా లబ్ధిదారులకు తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక ప్రతి గ్రామపంచాయతీ వద్ద ప్రాథమిక చికిత్స శిబిరం ఏర్పాటు చేయాలని డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి షెడ్యూల్ ఆమోదంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల ప్రత్యేక అధికారులపై ఉందని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, మండలాల ప్రత్యేక అధికారులు ,తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## అమ్మ వారి చల్లని చూపు మనందరిపై ఉండాలి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మ వారి చల్లని చూపు మనందరిపై ఉండాలి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . ఆదివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు పూజారి తాండా లో జరిగిన బోనాలు పండుగ సందర్భంగా ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ తాండాలో జరుగుతున్న ఈ బోనాల పండుగలో భాగం కావడం ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లతాశ్రీ, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, లక్ష్మణ్ నాయక్, శేఖర్ నాయక్, యాదగిరి నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పోలైట్ మోడల్ స్కూల్లో మాక్ అసెంబ్లీ కార్యక్రమం

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో పోలైట్ మాడల్ స్కూల్ ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అసెంబ్లీ స్పీకర్ గా నవీన్ కుమార్, సీఎం గా హాన్షిత్ రెడ్డి, డిప్యూటీ సీఎం గా చరణ్ సాగర్ ,ఫైనాన్స్ మినిస్టర్ గా మనీషా, ఐటీ మినిస్టర్ గా తరుణ్ కుమార్, పంచాయతీరాజ్ దీక్షిత హెల్త్ మినిస్టర్ గా హరిత, హోం శాఖ శేరి వంశీధర్ రెడ్డి, అగ్రికల్చర్ గా లావణ్య, ఎడ్యుకేషన్ మినిస్టర్ గా రాంచరణ్, ప్రతిపక్ష నేతగా సంగారాజు మరియు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలైట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్ గౌడ్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు డాక్టర్ మల్లికార్జున్ : ఎమ్మెల్యే యెన్నం





పాలమూరు మేజర్‌న్యూస్: తొలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన పోరాట యోధుడు సర్గీయ డాక్టర్ మల్లికార్జున్ అని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో సర్గీయ డాక్టర్ మల్లికార్జున్ వర్ధంతి సందర్భంగా మల్లికార్జున్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తెలంగాణ రాష్ట్ర సాకారానికి నాడు మర్రి చెన్నారెడ్డి, వెంకటస్వామితో కలిసి బీజం వేశారని ఆయన గుర్తు చేశారు. విద్యార్థి విభాగంలో పనిచేస్తూ తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించారన్నారు. కుల మతాలకు అతీతంగా, ప్రాంతం వర్గం జాతి చూడకుండా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహా నేత అని చెప్పారు. నాడు సర్గీయ డాక్టర్ మల్లికార్జున్ చేసిన కృషి వల్లనే మహబూబ్ నగర్ రైల్వే అభివృద్ధి కి బాటలు వేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, భాగ్య లక్ష్మి మల్లికార్జున్, మను మల్లికార్జున్ , బెక్కరి అనిత, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ , జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాయిబాబా, ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్ , ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, ప్రదీప్ కుమార్ గౌడ్ , పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, మీడియా ఇన్చార్జి బెనహర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## యువకులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

### - జిల్లా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి







**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా ఈ నెల 24న మక్తల్ పీఈటీస్ ఆధ్వర్యంలో, జూనియర్ కళాశాల మైదానంలో మక్తల్ నియోజకవర్గస్థాయి యువకుల కబడ్డీ పోటీలను ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా డివైఎస్ఓ, వెంకటేష్ శెట్టి, తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, యువకులు చెడు వ్యసనాలకు లోను కాకుండా, విద్యతో పాటు క్రీడల్లో రాస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. బి.గోపాలం మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని యువకులు ఈ కబడ్డీ పోటీలలో 24 టీంలు పాల్గొంటున్నారని, ఈ పోటీలలో మంచి క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటితే రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సౌజన్యంతో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటు, ట్రోఫీలను ఈనెల 25న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో పీఈటీలు ఎన్. రాఘవేందర్ ,భీమిరెడ్డి, కె రాకేష్, సి. అమ్రేష్, ఎస్ .రమేష్, షాబుద్దీన్, 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విజయుడును మర్యాదపూర్వకంగా కలిసిన అయిజ ఫర్టిలైజర్ అసోసియేషన్



**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు ఐజ మండల ఫర్టిలైజేషన్ అసోసియేషన్ వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సంబంధించి పూల బొకేను అందజేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ్ పాలనలో అల్లంపూర్ నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందాలని ఆ మేరకు మీరు కృషి చేయాలని అలాగే రైతులకు ఫర్టిలైజర్ మందులు తక్కువ ధరలో అందుబాటులోకి వచ్చే విధంగా తదితర చార్జీలను తగ్గించాలని ఎమ్మెల్యే విజయుడికి తెలిపారు. కచ్చితంగా నా శక్తి మేరకు నేను కష్టపడి ప్రభుత్వంతో మాట్లాడి అన్ని విధాలుగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తారని భరోసా ఇచ్చారని అసోసియేషన్ అధ్యక్షుడు యుగేందర్ రెడ్డి తెలిపారు వీరి వెంట శాంతినగర్ హనుమంతు రెడ్డి, ఐజ చికెన్ సెంటర్ ఆదినారాయణ ఫర్టిలైజేషన్ వ్యాపారస్తులు ఉన్నారు.

## పోచమ్మ దేవాలయానికి రైల్వే గోదాం కృష్ణారెడ్డి దంపతులు పూజ కార్యక్రమం





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయానికి ముఖ్య అతిథిగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వేర్హౌసింగ్ గోదాం కృష్ణారెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ శ్రీకాంత్, మరియు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మకతపై దృష్టి కేంద్రీకరించాలి

- క్రీడలు విద్యార్థులను ఏకతాటిపైకి తీసుకువస్తాయి - రాష్ట్ర జీఎస్టీ, కస్టమ్స్ ముఖ్య కమిషనర్ సందీప్ ప్రకాష్









మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః విద్యార్థులు తమ ఉద్దేశపూర్వక లక్ష్యం కోసం కష్టపడి చదవడంతోపాటు సృజనాత్మకత, అభిరుచులపై దృష్టి కేంద్రీకరించాలని తెలంగాణ రాష్ట్ర జీఎస్టీ, కస్టమ్స్ ముఖ్య కమిషనర్ సందీప్ ప్రకాష్ అన్నారు. పాఠశాల కెరీర్‌లో విద్యార్థులు సృజనాత్మకతను ఉపయోగించుకునే అనేక మార్గాలు ఉన్నాయని, నేర్చుకోవడాన్ని సరదాగా తీసుకోవడమే కాకుండా, లక్ష్యాన్ని సాధించే దిశలో సాగాలన్నారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి, మైసమ్మగూడలో డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఆదివారం 21వ, వార్షిక క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలు జరిగాయి. ఇందులో, సందీప్ ప్రకాష్ ముగింపు ఉత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించగా, డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, చైర్మన్ దయానంద్ అగర్వాల్, డైరెక్టర్లు అంజిని కుమార్ అగర్వాల్, సంజయ్ అగర్వాల్, గార్వ్ అగర్వాల్, ప్రిన్సిపాల్ షణ్ముగం పరమశివన్, స్కూల్ పూర్వ విద్యార్థిని సినీ నటి సిమ్రాన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ ప్రకాష్ ప్రసంగిస్తూ... స్థితిస్థాపకత, సహనం, పట్టుదల, నాయకత్వం, జవాబుదారీ తనానికి డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ నిదర్శనమన్నారు. ఇక్కడ వార్షిక స్పోర్ట్స్ మీట్ లో తిలకించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడలు విద్యార్థులను ఏకతాటిపైకి తీసుకువస్తాయన్నారు. గెలవడం, ఓడిపోవడం ఎలా ఉంటాయో క్రీడలు బోధిస్తాయన్నారు. విద్యార్థులు విద్యలో తమ లక్ష్యాలను ఛేదించుకుంటూ ఆధునిక ఆలోచనలతో భారతీయ విలువలను అనుసరిస్తూ ముందుకు సాగాలన్నారు. దయానంద్ అగర్వాల్ మాట్లాడుతూ, పిల్లల తమ ప్రతిభను ప్రదర్శించే కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఎదుగుదలకు అవసరమైన విజ్ఞానం, బోధన అందిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ప్రోత్సహిస్తున్న సంస్థగా డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ గత 20 ఏళ్లుగా కొనసాగుతుందన్నారు. కష్టపడి చదవి, విద్య నైపుణ్యమ్ పెంచుకొని విద్యార్థులు పాఠశాల కారిడార్‌ల నుండి బయటకు వచ్చిన తర్వాత దృఢ నిబద్ధతతో కొత్త శిఖరాలను చేరుకొని బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరులుగా నిలువాలని దయానంద్ అగర్వాల్ కోరారు. వార్షిక క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు మెడల్, ట్రోఫీ, సర్టిఫికెట్ లను సందీప్ ప్రకాష్ అందజేశారు. వార్షికోత్సవంలో విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక రూపాలు, సంగీతం, పాటలు, నృత్య ప్రదర్శనలు, పాశ్చాత్య సంగీతం, పాటలు ఎంతగానో అలరించాయి.

# ప్రపంచం భారత్ వైపు చూస్తోంది

-శక్తి వంతమైన సమాజం కోసం సంఘ శాఖను పటిష్టం చేయాలి -ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సహ క్షేత్ర ప్రచారక్ భరత్ జీ





కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః ప్రపంచం భారత దేశం వైపు చూస్తుందని ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సహ క్షేత్ర ప్రచారక్ భరత్ జీ అన్నారు. ఆదివారం రాంపల్లిలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మల్కాజిగిరి భాగ్ మహా సాంఘిక్ నిర్వహించారు. మల్కాజిగిరి భాగ్ పరిధిలోని 80 బస్తీలు, 12 గ్రామాల నుంచి వేలాది మంది స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న భరత్ జీ మాట్లాడుతూ.. భారత దేశం శక్తివంతమై ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సంఘ శాఖ భరతమాత ఆరాధన అని చెప్పారు. శక్తి వంతమైన సమాజం కోసం సంఘ శాఖను పటిష్టం చేయాలన్నారు. శాఖ ద్వారా రాష్ట్రీయ భవన పెంపొంది, నిస్వార్థంగా సమాజం కోసం పనిచేసే లక్షణం అలవడుతుందని పేర్కొన్నారు. నేడు దేశ వ్యాప్తంగా 11,50,00 సంఘ శాఖలు నడుస్తున్నాయని భరత్ తెలిపారు. 2025 ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవంనాటికి భారతదేశాన్ని విశ్వగురు స్థానానికి చేర్చేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేసి జీవితాలను సార్థకం చేసుకోవాలని స్వయం సేవకులకు పిలుపునిచ్చారు. అయోధ్య ప్రపంచానికి ఆధ్యాత్మిక రాజధానిగా గుర్తింపు పొందుతుందని భరత్ జీ పేర్కొన్నారు. జనవరి 22న అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ అక్షింతలను దేశ వ్యాప్తంగా 25 వేల కోట్ల కుటుంబాలకు చేర్చాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నిర్ణయించిందని తెలిపారు. జనవరి 1 నుంచి 15వ తేది వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో బాధ్యతగా ప్రతి ఇంటింటి అక్షింతలు చేర్చాలన్నారు. 22న దేశ వ్యాప్తంగా ఆలయాల్లో శ్రీరామ నామ సంకీర్తనలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక శక్తి ప్రపంచానికి అందించాలని పిలుపునిచ్చారు. ఆ రోజు సాయంత్రం ఇంటింటా దీపాలు వెలిగించి ఈ ఏడాది రెండో దీపావళి వేడుకలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సంభాగ్ సంఘ చాలక్ డా. గంజం కృష్ణ ప్రసాద్, మల్కాజిగిరి భాగ్ సంఘ చాలక్ డా. నాగమోహన్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# రామ నామం ఎంతో పవిత్రమైనది

★ భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

★ ముజాహిద్ పూర్ సర్పంచ్ పడగల లక్ష్మీ ఆనంద్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః రామ నామము ఎంతో పవిత్రమైందనిముజాహిద్ పూ గ్రామస్తులుర్ సర్పంచ్ పడగల లక్ష్మీ ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ అయోధ్య నుండి వచ్చిన అక్షింతల వితరణ కార్యక్మం గురించి హిందువులకు గడపగడపకు అక్షింతలు అందజేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు,గ్రామంలో వార్డు సభ్యులు వెంకటయ్య అనంతయ్య ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో నడవాలి

★తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

★పూజలకు హాజరైన తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి



కోటపల్లి, మేజర్‌న్యూస్(డిసెంబర్ 24):ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం కోటపల్లి మండలంలోని మోతుపల్లి ఎల్లమ్మ గుట్ట వద్ద నిర్వహించిన ఎల్లమ్మ దేవాలయంలో పూజలకు హాజరై అదే మోతుపల్లి గ్రామ సమీపంలోని మల్లన్న విగ్రహ ప్రతిష్టాపనకు, బార్వాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి పోలం వద్ద ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. రాంపూర్ గ్రామాలలో దత్తాత్రేయ స్వామి వేడుకల్లో జెడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీసి మైనారిటీ వికారాబాద్ జిల్లా చైర్మన్ అన్సారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన...మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో దమ్మాయి గూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మున్సిపల్ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ప్రణీత..'దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారు. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం. తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నానని చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బొజ్జ కృష్ణారెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బొజ్జ కృష్ణారెడ్డి ఆదివారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సీఎంను సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డి పల్లికి గ్రామస్తుల తరఫున ఆహ్వానించినట్లు తెలిపారు. గ్రామ సమస్యలతో పాటు ఈ ప్రాంతానికి కావలసిన అభివృద్ధిని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు

## గడపగడకు అయోధ్య అక్షింతలు కార్యక్రమానికి పాల్గొనాలి




**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** గడపగడపకు అయోధ్య అక్షింతలు వితరణ కార్యక్రమం పురస్కరించుకుని సోమవారం రోజున నవపేట మండల కేంద్రం లోని పాత శివాలయం (మరికల్) రోడ్ లో గల గుడి దగ్గర ఉదయం 10.30 నుండి 01.00 వరకు ఆక్షింతల వితరణ కార్యక్రమం వుంటుంది ప్రతి గ్రామానికి ఇద్దరు చొప్పున వచ్చి అక్షింతలు తీసుకుని వెళ్లి అక్షింతలు తీసుకొని మీ మీ గ్రామంలో గడప గడపకు పంచాలని తెలిపారు

## అనిరుద్ రెడ్డి ఆర్థిక సహాయం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ఆదివారం కారుకొండ గ్రామంలో, బోయపల్లి నారాయణ తల్లి మరణించడంతో విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు మండల్ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి రంగారెడ్డి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందించి ఆ కుటుంబాన్ని పరామర్శించిన మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రాములు, నర్సింలు, ఇస్తారయ్య, రవి, వెంకటయ్య, సురేష్, కుర్మయ్య, రమేష్ ,చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నరాజమూర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంకు విచేయుచున్న దేవరకద్ర ఎమ్మెల్యే

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలంలోని చిన్న రాజమూర్ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం మరియు స్వామివారి జాతర పర్యవేక్షించుటకు ఉదయం 9 గంటలకు విచ్చేయుచున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలోని కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హాజరు కాగలరని మనవి.

# తిరుమల తిరుపతి దేవస్థానానికి కాలినడకన

### - బిజెపి మండల అధ్యక్షులు రామకృష్ణ మిత్ర బృందం - 6 వ సారి కొనసాగుతున్న పాదయాత్ర






**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మాండల కేంద్రం నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆదివారం మహా పాదయాత్ర బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ మిత్ర బృందం ఆదివారం ఉదయం రాజాపూర్ మండల కేంద్రం నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి కాలినడకను ప్రారంభించారు. ఈ సందర్భంగా కావలి రామకృష్ణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఇదే నెలలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కాలినడకన పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. గ్రామ ప్రజలు, మండల ప్రజలు, ప్రతి ఒక్కరు బాగుండాలి అందులో నేనుండాలి అనే సంకల్పంతో ఆరు సంవత్సరాలుగా ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్టు రామకృష్ణ తెలిపారు. పాదయాత్రగా బయలుదేరేందుకు మిత్ర బృందం సైతం ముందుకు వస్తున్నారని ప్రతి ఒక్కరు యాక్టివ్ గా పాదయాత్రలో పాల్గొంటూ స్వామివారిని దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు. పది రోజులకు పైగా ఈ పాదయాత్ర కొనసాగుతుందని జనవరి మొదటి వారంలో తిరుమలకు చేరుకొని స్వామివారిని దర్శించుకుని తమ తమ మొక్కును చెల్లించుకుంటామని ఈ సందర్భంగా కావలి రామకృష్ణ పేర్కొన్నారు. పాదయాత్రగా బయలుదేరిన రామకృష్ణ మిత్ర బృందానికి ఆదివారం ఉదయం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలు పార్టీల నాయకులు, యువకులు పాదయాత్రగా బయలుదేరుతున్న రామకృష్ణ మిత్ర బృందాన్ని సన్మానించి హ్యాపీ జర్నీ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాక్సిడెంట్‌లో గాయపడ్డ వీరబాబుని పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**అయిజ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ పట్టణానికి చెందిన ఎస్సీ కాలనీ కి చెందిన విజయ్ బాబు కుమారుడు సురేష్ యాక్సిడెంట్ గురైన విషయం తెలుసుకున్న విజయుడు ఆదివారం కర్నూల్ లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆయానను పరామర్శించి వైద్యులను మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే విజయుడు మీడియాతో మాట్లాడుతూ యువత మనకు నిత్యం ఎన్నో పనులు ఉంటాయి వాటన్నింటినీ చేసుకోడానికి ఓవర్ స్పీడ్ గా వెళ్లి ప్రమాదానికి గురికావద్దు , మనం మంచిగా వెళు తున్న ఎదురుగా వచ్చే వాహనాల వారు సరైన మార్గంలో రాకపోయినా ప్రమాదాలు జరిగే ఆస్కారం వుంటుంది కాబట్టి నిధానమే ప్రధానం అని మెల్లగా వెళ్ళాలి అని తెలిపారు.



## మల్దకల్ బ్రహ్మోత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన రమ్య ఇండస్ట్రీస్ అధినేత

**గద్వాల మేజర్ న్యూస్:** స్వయంభూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల బౌచర్ ను మంత్రి చేతుల మీదుగా విడుదల చేశారు. ఆయన వెంట మల్దకల్ గ్రామ ఉప సర్పంచ్ సిక్కిల మల్దకల్, మాజీ ఎంపిపి గోవింద్, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసి తిమ్మప్ప, పెద్దొడ్డి రామకృష్ణ, మాజీ ఎంపిటీసి రాముడు, సద్దనోముపల్లి గోపాల్ తదితరులు ఉన్నారు.




## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని బూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురువ గుండమ్మ అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే సతీమణి, సర్పంచ్ బండ్ల జ్యోతి గ్రామానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన ఉమ్మడి గండీడ్ మండల బిజెపి నాయకు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని కలిసిన ఉమ్మడి గండీడ్ మండల అధ్యక్షులు ప్రభు నాయక్, కుర్వ కృష్ణ కలిసి బుకే అందజేశారు, కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు గురించి చర్చించి, %దీజ్రీ% బలోపేతానికి ప్రతిబూత్ కార్యకర్త పనిచేయాలని కోరారు అలాగే 2024 ఫోర్ నరేంద్ర మోదీ వన్స్ మోర్ అనే నినాదం తో బీజేపీ ప్రభుత్వం చేసిన పనులు ప్రజలకు వికసిత్ భరత్ కార్యక్రమం ద్వారా వివరించండి అని అన్నారు ఈ కార్యక్రమంలో రఘువీర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### - తహసిల్దార్ సి. కృష్ణయ్య



**చిన్నచింతకుంట మేజర్న్యూస్ :** చిన్నచింతకుంట మండలంలోని ఆయా గ్రామాల క్రైస్తవ సోదరులు సోదరీమణులు ఆదివారం జరిగే క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని తహసిల్దార్ సి. కృష్ణయ్య తెలిపారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఏసుప్రభు జీవనము అందరికీ ఆదర్శప్రాయము తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపేలా క్రీస్తు మార్గ నిర్దేశమన్నారు కరుణామయుడు చూపిన దీవెనలు ప్రజలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు

## ఉదయం మంచు.. వెల్లివిరిసిన ఆనందం



**రెవల్లీ మేజర్ న్యూస్ :** ఉదయం పూట మంచు కురవడం తో పిల్లల ఆనందనికి హద్దు లేకుండా పోయింది,మండల పరిధిలో ఆదివారం నాడు ఉదయం పలు గ్రామాలలో పూర్తి పొగ మంచు కమ్ముకొని అహహ్లాధకర వాతావరణం ఏర్పడింది, ఆదివారం సెలవు రోజు కావడం తో చిన్న పిల్లలు ఈ రకమైన వాతావరణం ఏర్పడటంతో వారి అటలతో, ఆనందం వెల్లివిరిసింది. నాగపూర్ గ్రామంలో పొగ మంచు కురవడంతో పిల్లల ఆనంద కేరింతలు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి

### - ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలికిన సిపిఎం సిఐటియు నాయకులు




**పాలమూరు మేజర్ న్యూస్** స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం సిఐటియు నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం స్థానిక సిఐటి కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్ శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం, సిఐటియు నాయకులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు ,పార్టీ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సర్వేనెంబర్ 523లో గల ఇళ్లస్థలాల్లో జరుగుతున్న అక్రమ కబ్జాలను అరికట్టి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని, సర్వే నెంబరు 227 బోయపల్లి గుట్టలో అక్రమంగా ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి అమ్ముకుంటున్న నేతలపై చర్యలు తీసుకోవాలని కోరారు..ప్రభుత్వ భూములు కాపాడి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలని .అలాగే డబల్ బెడ్ రూమ్ లలో జరిగిన అవకతవకలను అరికట్టి కలెక్టర్ రోనాల్డ్ రోస్ ప్రకటించిన లిస్ట్ ప్రకారం అర్హులైన నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని. డివి టీపల్లి లో మిగిలిన డబల్ బెడ్ రూమ్లను నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని వివరించారు.ప్రభుత్వ భూములను కాపాడి భవిష్యత్తు ప్రజాఅవసరాలకు, పేదలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు సిపిఎం సిఐటియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

# అయోధ్య రాముని అక్షింతలు సద్వినియోగం చేసుకోండి





**రాజాపూర్, మేజర్న్యూస్:** అయోధ్య నగరంలో శ్రీరాముని యొక్క ప్రాణ ప్రతిష్ట విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా అయోధ్య దేవాలయం నుంచి వచ్చిన రామ పూజిత అక్షింతలు కరపత్రాలు రాముని యొక్క చిత్రపటం రాజపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్క కుటుంబానికి అక్షింతలు చేరవేయాల్సిందిగా మరియు రాముని విగ్రహ ప్రతిష్ట రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ అక్షితులతో ఆశీర్వాదం తీసుకోవాల్సిందిగా శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆదేశించడం జరిగింది. ఈ మేరకు ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ శివ సీతారామాంజనేయ దేవాలయం లో అన్ని గ్రామాల వారికి రాముని యొక్క అక్షింతలు, కలశములు ఇవ్వడం జరిగింది. పలువురు మాట్లాడుతూ అయోధ్య రాముని అక్షింతలు సద్వినియోగం చేసుకొని భక్తిని, ముక్తిని పొందాలని ప్రజలను కోరారు. పాలమూరు బజరంగ్దళ్ అధ్యక్షుడు సురేష్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సునీల్ జీ, విశ్వహిందూ పరిషత్ రాజాపూర్ మండల అధ్యక్షులు వాస రాము, దేవాలయ అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి అచ్చయ్య, వనపర్తి నర్సింలు, జగదీశ్వర్, తక్కినపల్లి రాజు, హన్మగళ్ళ బాల్ రాజ్,అల్లే మధు, ఖానాపూర్ వెంకటేష్ గంగాధర్ గౌడ్, రాపల్లె సూరిబాబు వివిధ గ్రామాల హిందూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ దుస్తులు పంపిణీ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ నెల 25వ తేదీ క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేయాలని ఆదేశాలు రావడంతో అది వారం మండల కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారంగా దుస్తులను మండల కో ఆప్షన్ నెంబర్ మహమూద్ మాజీ కో ఆప్షన్ నెంబర్ జి జి పౌలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గ్రామ ప్రధాన కార్యదర్శి జి ప్రతాప్ పంపిణీ చేశారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టియన్ పేద ప్రజలకు దుస్తులను అందజేయడం ఒక వరమని తెలిపారు. ప్రభుత్వం క్రిస్టియన్ల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతోందని పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేయమన్నారు. అన్ని కులాల వారు అభివృద్ధి చెందాలంటే కేవలం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈనెల 25వ తేదీన క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరు ఘనంగా పండుగను జరుపుకోవాలని వారు తెలిపారు. కృపాకర్ తిమ్మన్న ఆగస్టిన్ ఏసన్న ప్రమోద్,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

### - కౌకుంట్ల మండలంలోనీ తుమ్మల స్టేడియం క్రికెట్ టోర్నమెంట్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో షేక్ అబ్దుల్ గాఫార్ జ్ఞాపకార్థంతో వారి కుమారుడైన షేక్ అబ్దుల్ జాంగిర్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడును. తేదీ 1-1-2024నుండి 15-1-2024 వరకు నిర్వహించబడును. ఈ సందర్భంగా తుమ్మల స్టేడియం క్రికెట్ టోర్నమెంట్ నందు గెలుపొందిన విన్నర్స్ కు మొదటి బహుమతి గాను 50 వేల రూపాయలు ,మరియు రెండో బహుమతి రన్నర్స్ గాను 30 వేల రూపాయలు షేక్ అబ్దుల్ జాంగిర్ ఆధ్వర్యంలో బహుమతులు ఇవ్వబడును. అదేవిధంగా డ్రా నిర్వహించు తేదీ 30- 12- 2023 సాయంత్రం 7:00 గంటలకు. ఎంట్రీ ఫీజు 2000 రూపాయలు. క్రీడా అభిమానులకు, క్రీడాకారులందరికీ ప్రతిరోజు భోజన సదుపాయం కలదు అని కౌకుంట్ల మండల షేక్ అబ్దుల్ జాంగిర్ తెలిపారు.

## జియాగూలోని శ్రీ రంగనాథుడి దేవాలయానికి రెండో రోజుకూడ భారీగా తరలివచ్చిన భక్తులు

### విద్యుత్ దీపాలతో ధగధగ మెరుస్తున్న దేవాలయ ప్రాంగణం

### విభిన్న పూల ఆలంకరణతో దేదీవ్యమానంగా ఆలయ గర్భ గుడి ప్రాంగణం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నారాయణ....నారాయణ...... ఓం నమో భగవతే వాసుదేవాయ......ఓం నమో నారాయణ.... జై శ్రీమన్నారాయణ.....అనే భక్తుల నామస్మరణతో జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీ రంగనాథస్వామి ఆలయ పరిసర ప్రాంతాలు శనివారం రేకువ జామునుంచేగాక,ఆదివారం రెండో రోజుకూడ పలు ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రంకూడ ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండ ఆలయ ఫౌండర్ ట్రస్టీ శృంగారం తిరువెంగళాచార్యులు, అర్చకులు శేషు మహారాజ్‌లు తెలిపారు.

**ఆహా! ఏమి ఆలంకరణ.....**ప్రతి ఏటా శ్రీ రంగనాథుడి ఆలయం కేవలం వైకుంఠ ఏకాదశి రోజునే విభిన్న, పలు రకాల దే,విదేశీ పూలతో అత్యంత ఆలంకరణతో చూడముచ్చటగా ముస్తాబు అవుతుంది. ఆలయ ప్రాంగణంలో విభిన్నతరహాలో ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన అలంకరణ "నభూతో నభవిష్యతు" అనే చందంగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆహా ! ఇది రంగనాథుడి దేవాలయమేనా ! అనే భావన భక్తుల్లో కలిగింది. సాక్షాత్తు వైకుంఠ లోకంలో శ్రీ మన్నారాయణుడును కళ్లారా తిలకించిన గొప్ప అనుభూతి భక్తుల్లో ఏర్పడింది. కనివిని ఏరుగనిరీతిలో అత్యంత భారీ అలంకరణతో రూపుదిద్దిన ఈ ఆలయం లోపల సకల దేవతలు, మూల విరాట్, గరుడవాహన, క్షీర సాగరంలో సేదతీరుతున్న శ్రీ మహా విష్ణువు ఆలంకరణ వర్ణించరానిది.

**అద్భుతం.... డిజిటల్ విద్యుత్ ఆలంకరణ.....**వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకుని రంగనాథ దేవాలయం ప్రాంగణంనుంచి పురానాపూల్ చౌరస్తా ప్రధాన రోడ్డువరకు విభిన్న తరహాలో ఎంతో సుందరంగా ప్రతిష్టించిన డిజిటల్ లైటింగ్ స్వాగతవేదికలు భక్తులను ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ అలంకరణ కేవలం ప్రముఖ దేవాలయాల్లోనే ఉంటుంది, ఆలాంటి ఆలంకరణ మురికివాడలకు నిలయంగానున్న జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీ రంగనాథుడి దేవాలయంవద్ద కనిపించడంతో భక్తులు ఎంతో ఆశ్చర్యంలో మునిగిపోయారు.





## తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న సంపదను కె.సి.ఆర్.కుటుంబం నుంచి వసూలు చేయాలి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్‌: తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంఅం టూ రాష్ట్ర ప్రజలను నిండా మోసగించి, రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేవలం మాజీ సి.ఎం. కె.సి.ఆర్.కే దక్కిం దని,దేశంలోని ఏ రాష్ట్రాలుకూడ ఇంత భారీ అప్పుల్లోలేదని ,కె.సి.ఆర్.కుటుంబ కేవలం అభివృద్ధి,సంక్షేమ పథకాల పేరిట తెలంగాణ సంపదను విచ్చలవిడిగా దోచుకుని,రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టివేసినందున, ఈ అప్పు డబ్బులను కె.సి.ఆర్. కుటుంబంనుంచి వసూలు చేయాలని ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి డిమాండ్ చేశారు. ఆదివారం విజయనగర్‌కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వరూపారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోఉన్న సంపదను దోచుకునేందుకే కె.సి.ఆర్. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పేరును తెరపైకి తీసుకువచ్చి,ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం నిరుద్యోగ యువకులను,తెలంగాణ ఉద్యోగులను రెచ్చగొట్టి రాష్ట్ర సాధనవైపుకు తీసుకువ చ్చారన్నారని ఆమె చెప్పారు. ఎంతో మంది యువకులు బలిదానాలవల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కె.సి.ఆర్. తన సొంత జాగీరుగా,నియంతగా పాలనను చేపట్టి,తెలంగాణ ఉద్యమంలో నమ్మినబంటువులందరిని నిండా మోసగించి,వారిని అడ్రస్ లేకుండా చేసిన ఘనతకూడ కె.సి.ఆర్.కే చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుతున్నట్లు ప్రగల్భాలు పలుకుతూ చివరికి రాష్ట్రాన్ని సుమారు ఏడు లక్షల కోట్ల అప్పుల్లో ముంచేత్తారని,కె.సి.ఆర్.కుటుంబంది కేవలం కమీషన్లు దండుకోవడం,ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేయడం,తాను చేసిన పాపాల్లో ప్రభుత్వ ఉన్నతాధికారులను ,ప్రజాప్రతినిధులను,రాష్ట్ర మంత్రులను భాగస్వామ్యంచేసి,తన చేతికి ఏలాంటి మట్టి అంటకుండ చేతులుదులుపుకోవడంలో కె.సి.ఆర్.కే చెందుతుందన్నారు. సి.ఎం. కార్యాలయంలో మాజీ సి.ఎం. కె.సి.ఆర్. చేసిన పాపాలన్ని సి.ఎం.ఓ.లో విధులు నిర్వహించిన స్మితా సబర్వాల్‌కు తెలుసని,దొంగ జి.ఓ.లు,ప్రజా ధనం దుర్వినియోగం చేయడంలోకూడ ఆమె పాత్ర ఎంతో ఉందని,రాష్ట్రాన్ని అప్పులపాలు అవుతుంటే,స్మితా సబర్వాల్ ఏందుకు మౌనం వహించినట్లు అని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏిట్టి పరిస్థితుల్లోను రాష్ట్రాన్ని అప్పులమయంగా, అవినీతి,లంచగొండి మయంగా,స్కామ్‌లమయంగా,భూ కబ్జాలమయంగా,నాసిరకం పనులమయంగా మార్చివేసిన కె.సి.ఆర్.కుటుంబంలోగల ఐదుగురికి సంబంధించిన ఆస్తులు,బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకుని,రాష్ట్ర ఖజానాలో జమ చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కె.సి.ఆర్. కుటుంబం చేసిన మహా పాపానికి వారికి ఉరి శిక్షయే సరియైందని,ఈ కుటుంబాన్ని వదిలేస్తే,తెలంగాణ రాష్ట్రాన్ని మరింత దోచుకుని విలాసవంతమైన రాజభోగాలను అనుభవిస్తారని,ఇప్పటికే రాష్ట్రాన్ని కె.సి.ఆర్.కుటుంబం,మాజీ మంత్రులు,ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్. నేతలు రాష్ట్ర ప్రజలను పీడించి,పీక్కునితిన్నారని ఆమె ఏద్దేవా చేశారు. దేశ చరిత్రలోనే కేవలం 10 జిల్లాల రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచుకుని,దేశంలోని ఏ రాష్ట్రంలో జరుగని దోపిడి కేవలం తెలంగాణ రాష్ట్రంలో జరిగిందని,ఇంతటి మహా పాపానికి పాల్పడిన కె.సి.ఆర్.కుటుంబంను రాష్ట్ర ప్రజలు ఏమాత్రం క్షమించవద్దని ఆమె కోరారు.

## నకిలీ జాబ్స్ పేరిట మోసగిస్తున్న కాల్ సెంటర్ ఆపరేటర్‌ను అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడా ప్రాంతానికి చెందిన విజయ్ కాంత్ (34) అమాయకులకు ఏయిర్ పోర్టులో ఉద్యోగ అవకాశం కల్పిస్తానంటూ, వారిని నిండా నమ్మించి,మోసగించిన ఓ నిందితుడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి,అతనివద్దనుంచి ఆరు ల్యాప్‌టాప్‌లు,23 మొబైల్ ఫోన్లు,8 చెక్ బుక్కులు,ఆరు బ్యాంకు కార్డులు,80 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు హైదరాబాద్ సిటీ క్రైమ్స్ అండ్ సిట్ జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. నాంపల్లికి చెందిన ఓ బాధితుడు ఏయిర్ పోర్టులో ఉద్యోగం ఉండటంటూ,ఈ ఉద్యోగానికి రిజిస్ట్రేషన్ ఫీజు,అక్కౌంట్ ఓపెన్ ఫీజు,యూనిఫామ్ ఫీజుఅంటూ రూ.2,20,327 డబ్బులను నిందితుడికి బ్యాంకు ఖాతాకు బదిలీ చేశాడు. తీరా చూస్తే,బాధితుడికి ఏయిర్ పోర్టునుంచి ఏలాంటి కాల్ లేటర్ రాకపోవడంతో,బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించినట్లు,కేసు నమోదు చేసుకుని,ఉద్యోగం పేరిట మోసగించిన నిందితుడని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. ఈ దాడి కేసులో సైడర్ క్రైమ్ డి.సి.పి. డి. కవిత పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఏ.సి.పి. ఆర్.జి.శివమారుతి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్‌రావు టీమ్‌తోపాటు ఎస్.ఐ.కె.సతీష్‌రెడ్డి,కానిస్టేబుల్ సిహెచ్.సునీల్,బి. భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే మహేంద్ర వాహనాలను అమ్ముతామంటూ మోసగించిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ డి.డి.పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మహేంద్ర మహేంద్ర వాహనాలను తక్కువ ధరకే అమ్ముతామంటూ, పలువురు అమాయకులనుంచి అందినంత డబ్బులు దండుకుని,విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ డి.డి. జాయింట్ కమీషనర్ తెలిపారు. రాజమండ్రికి చెందిన తడి నవీన్‌కుమార్ (45),కంచర్ల మధు(41),రాజమండ్రిలోని ద్వారకా తిరుమల ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ దుర్గా ప్రసాద్ (55)లు విలాసవ ంతమైన జీవితాన్ని గడిపేందుకు మహేంద్ర మహేంద్ర అనే వాహనాల కంపెనీ వారితో సత్సంబంధాలు పెంచుకుని,అమాయకులకు తక్కువ ధరకే మహేంద్ర కంపెనీ వాహనాలను సమకూర్చేందుకు నకిలీ కొటేషన్లు సృష్టించి,బాధితుడికినుంచి వాహనం కొనుగోలుకోసం కావల్సిన డబ్బులను నిందితుల బ్యాంకు ఖాతాలోకి మార్చుకుని నిండా మోసగించడం జరిగిందని జాయింట్ కమీషనర్ తెలిపారు. డబ్బులు చెల్లించినప్పటికి,వాహనం సమకూర్చకపోవడంతో,ఒక్కసారిగా తాను మోసపోయినట్లు గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదును స్వీకరించిన అనంతరం తమ పోలీసులు నిందితులను చాక చక్యంగా పట్టుకుని,అరెస్టు చేయడం జరిగిందని జాయింట్ కమీషనర్ తెలిపారు. ఈ దాడి కేసును డి. సి.పి. డి. కవిత పర్యవేక్షణలో ఏ.సి.పి.శివ మారుతి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ పి. ప్రమోద్‌కుమార్,ఎస్.ఐ.లు వెంకటాద్రి,హెచ్.సి.హనుమంత్ ప్రసాద్,ప్రభు, రాములు పాల్గొన్నారు. ఈ కేసును సత్వరమే ఛేధించడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన బృందానికి జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ ప్రత్యేకంగా వారిని అభినందించి రివార్డును అందజేశారు.

# రాష్ట్ర మంత్రి జూపల్లిని కలిసిన సర్వే శాఖ యూనియన్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ను క్యాంప్ ఆఫీస్ లో టి.జీ.వో'స్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ యునియన్ అధ్యక్షులు ఎస్.నరహరి రావు, ప్రధాన కార్యదర్శి ఎం.రాంచందర్ లు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.తమ శాఖ సమస్యలను విన్నవిం చుకున్నారు. నీటి పారుదల ప్రాజెక్ట్ లు , సర్వే పనులు చేయడానికి కావలసిన సర్వే సిబ్బందిని,కొత్త జిల్లాలలో పూర్తి స్థాయి లో కేటాయించకపోవడంతో

## రైతుల భూమి కొలతలు త్వరిత గతిన పూర్తి చేసేందుకు కృషి

సిబ్బంది లేక, రైతుల భూమి కొలతలు ఆలస్యమవుతున్నాయని , ఇందుకు గాను సిబ్బంది నియమించాలని కోరారు. కొన్ని యేండ్ల తరబడీ ఉద్యోగుల బదిలీలు లేకపోవడంతో అందరూ యిబ్బందులకు గురి అవుతున్నారని, అనారోగ్య సమస్యలను ఎదుర్కుంటున్నారని వారు మంత్రి జూపల్లి దృష్టికి తీసుకు వెళ్లారు. అదే విధంగా శాఖ రీ – ఆర్గనైజేషన్ ద్వారా అన్ని కేటగిరీలో వున్న పోస్ట్ లను, ఆర్థిక భారం లేని వాటిని ప్రమోషన్ ల ద్వారా పూర్తి చేయాలన్నారు. ఈ శాఖలో ప్రమోషన్లు లేక కొన్ని సంవత్సరాలు అవుతుందని, కొత్త రాష్ట్రం ఏర్పడ్డాక అందరూ సంతోషపడ్డారు కానీ అన్ని అర్హతలు వుండి కూడా తాము ప్రమోషన్లకు నోచు కాకుండానే అలాగే వుండి పోయామనీ ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను సావధానంగా విన్న మంత్రి జూపల్లి కృష్ణారావు అన్ని విషయాలను సంభందిత మంత్రితోనూ, అవసరమైతే ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి, సర్వే లాండ్ రికార్డ్స్ శాఖనుబలో పేతం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు మీడియాతో చెప్పారు. రైతుల భూమి కొలతలు త్వరిత గతిన పూర్తి చేసేందుకు కృషిచేస్తామని మంత్రి జూపల్లి హామీ ఇచ్చారన్నారు. ఇందుకు గాను యూనియన్ అధ్యక్షులు ఎస్.నరహరి రావు , జనరల్ సెక్రెటరీ ఎం.రాంచందర్ లు మంత్రి జూపల్లి ధన్యవాదములు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు.

# కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్ కంటే.. జిల్లా చేయడమే మేలు

## వివిధ ప్రజా సంఘాల నాయకులు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 24): కొడంగల్ నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ కంటే జిల్లా చేయడమే మేలు అని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం కొడంగల్‌లో భారత్ ముక్తి మోర్చా, బహుజన్ క్రాంతి మోర్చా ఆధ్వర్యంలో జిల్లా నాయకులు సూర్యనాయక్ విలేకరులతో మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి, వలసలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్ కాకుండా జిల్లాగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తాలూకా నాయకులు తార్యానాయకప, దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు, సామ్యనాయక్, నర్సింగ్, రమ్యనాయక్, పర్శురాం, బాలు, గోవింద్, రవి, లోక్యనాయక్, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకలకు ముస్తాబైన చర్చీలు






మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24)ః క్రిస్టమస్ పండుగ సందర్భంగా మోమిన్ పెట్ మండల కేంద్రంలో ని ఇండ్లు చర్చిలు ముస్తాము చేశారు. సెడ్రే క్ సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకుంటామని మండల క్రైస్తవులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రిస్టమస్ పండుగ సందర్భంగా ముందుగా మండల ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా తమ ఇండ్లను ముస్తాబు చేసుకుని ఒకరినొకరము పరిచయాలు సంతోషం వ్యక్తం చేసుకుంటూ పాటలతో వాయిద్యాలతో దేవుని వాక్యాలతో దేవుని మహిమ ప్రార్థనలు స్మరించు కుంటున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో చర్చి సిలువల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసుకుంటామని తెలిపారు. వాడవాడలా క్రిస్టమస్ తాత ఊరేగింపుతో చిన్నపిల్లలకు చాక్లెట్లు గిఫ్టులు నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహిం చబోతున్నామని తెలిపారు.

# క్రిస్మస్ కానుకలు పంపిణీ ఆర్ఐ రాకేష్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 24)ః బషీరాబాద్ మండల ఆదివారం రోజు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాకేష్ చేతుల మీదుగా క్రిస్మస్ గిఫ్ట్స్ పలు గ్రామాల పాస్టర్లకు అందజేయడం జరిగింది బషీరాబాద్ కొరివిచేడ్ దామరచెడ్ అల్లాపూర్ నవల్గా కాసిం పూర్ ఏక్ మై గ్రామాల పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్ బషీరాబాద్ మండల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం సైమన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీశైలం జగన్నాథం సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకల పంపిణీ



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 24): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని డీఆర్‌డీఏ పీడీ కృష్ణన్, కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ తదితరులు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన క్రిస్మస్ కానుకలను స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ కట్కం శివకుమార్‌గుప్త, రెవెన్యూ అధికారులు, చర్చీల ఫాస్టర్‌లు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి అత్యున్నత పరిశోధన నైపుణ్యత పెంపొందించుకోవాలి

- నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి - జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ముగింపు కార్యక్రమంలో ప్రతిభచూపిన టీమ్‌లకు బహుమతులు ప్రధానం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 24) : విద్యార్థులు అత్యున్నత పరిశోధన నైపుణ్యతను పెంపోందించుకోవాలని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ పరిధిలోని దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 19 నుండి 22 వరకు జరిగిన జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపిన గ్రూప్ విద్యార్థులకు కళాశాల చైర్మన్ కేతిరెడ్డి సంధ్యావళితో కలసి శనివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించడంలో యాజమాన్యం ఎక్కడ రాజీ లేకుండా ముందుకు సాగుతుందని తెలిపారు. తెలంగాణలో అత్యుత్తమ ప్రమాణాలు, సంకేతిక వనరులు కలిగిన కళాశాలగా ఎన్ఎంఆర్ఈసిని నోడల్ కేంద్రంగా ఎంపిక కావడం, ఇట్టి కేంద్రంలో దేశం నలుమూలల నుండి ఇంజినీరింగ్ విద్యార్థులు వచ్చి గనుల మంత్రిత్వ శాఖ ప్రతి పాధించిన ఐదు సమస్యలపై పరిశోధనలు చేయడం హర్షనీయమని అన్నారు. 120 గంటలు పాటు 156 మంది 26 టీంలుగా విడి నిరంతరాయంగా పరిశోధనలు చేసి అత్యుత్తమ పరిష్కారాలు చూపడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు పోటి ప్రపంచంలో రాణించాలంటే వివిధ రంగాలలో నైపుణ్యత చాలా అవసరమని, నైపుణ్యత ఉన్నప్పుడే ఉపాధి రంగాలలో ఉన్నతస్థానాలకు చేరుకుంటామని తెలిపారు. సమస్యలకు అత్యుత్తమ పరిష్కారం చూపిన 8 టీమ్‌లు ధాపర్ యూనివర్సిటీ పంజాబ్, హైదారాబాద్‌కు చెందిన ఎంఎల్ఆర్ఐటి, ఆర్ఎంకే చెన్నై కళాశాలల సంయుక్తంగా, తమిళనాడుకు చెందిన కొంగు కళాశాల, అలగప్పా కళాశాల, తమిళనాడు సంయుక్తంగా, చండీఘర్ యునివర్సిటీ, పూనకు చెందిన పింప్రీ కళాశాల సంయుక్తంగా, తమళినాడుకు చెందిన సాయిరాం కళాశాల, కేజిఐఎస్ఎల్ కళాశాలలు సంయుక్తంగా పరిష్కారం చూపినందుకు ఒకోక్కటీమ్‌కు 1లక్ష నగదుతో పాటు ప్రశసం పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల, నల్ల మల్లారెడ్డి ఫౌండేష్ స్కూల్ డైరెక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపాల్ ఎంఎన్‌వి రమేష్, కో ఆర్డినేటర్ డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# టి - 20 సీరిస్ మ్యాచ్‌ను ప్రారంభించిన కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



పీర్జాదిగూడ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 24)ః పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బిఎచ్ఆర్ క్రికెట్ అకాడమీ నిర్వహించిన టి-20 సిరీస్ (అండర్ 13-16) మ్యాచ్‌ను 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం రెండు టీంలకు కియోన్ బెంగళూర్ వర్సెస్ బిఎచ్ఆర్ క్రికెట్ హైదరాబాద్ టీం లకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్ సైట్ హెడ్ కోచ్, మసూద్ కోచ్, నిర్వాహకులు హర్షిత్, అవినాష్, ప్రణీత్, మధు, సంతోష్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వార్కింటెన్ మెమోరియల్ యంబి చర్చ్ లో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను రెవరెండ్ పాస్టర్ బి, రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బి, రాజు మాట్లాడుతూ శాంతి ప్రేమకు చిహ్నంగా నిలిచే క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ కుటుంబాలలో ఆనందాన్ని నింపాలన్నారు. సమాజంలో ప్రతిఒక్కరు పొరుగు వారి పట్ల ప్రేమ ఆప్యాయత కనపరచాల న్నారు, ఏసుక్రీస్తు చూపిన మార్గం ద్వారా సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం వెల్లి విరుస్తుందన్నారు. అంతకుముందు చిన్నారులు క్రీస్తు జననం గురించి నృత్యాలు చేస్తూ అబ్బురపరిచారు, మహిళలు కోలాటాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వార్కంటిన్ మెమోరియల్ యంబి చర్చి సంఘ చైర్మన్ జోహాన్న, వైస్ చైర్మన్ స్టీవెన్ సన్, సెక్రటరీ రామస్వామి, జగదీష్, ఇంజమూరి రాజు, పోలే ప్రేమ్, కృష్ణమూర్తి, ఎంఏ ఇజ్రాయేల్ ,రవి, నందు, జ్యోతి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గ్రామీణ వైద్యుల సేవలకు వెల కట్టలేనివి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గ్రామీణ వైద్యుల క్యాలెండర్‌ను ఆదివారం సాయంత్రం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివి అని వారి సేవలను కొనియాడారు. మీకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లి మీకు సహకారం అందిస్తామని అన్నారు.

## మా ఊరుకు బస్సు సౌకర్యం కల్పించండి

### - మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేసిన గోపన్ పల్లి గ్రామస్తులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలోని గోపన్ పల్లి గ్రామానికి చెందిన 30 మంది విద్యార్థులు ప్రతిరోజు పై చదువుల నిమిత్తం మండలం మరియు జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు. కావున విద్యార్థులకు సరైన బస్సుసౌకర్యం లేనియెడల సమయానికి చేరుకోలేక చాలా రకాలుగా బాధపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శనివారం మహబూబ్ నగర్ జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కావున విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేక కళాశాలలు,పాఠశాలలకు సమయానికి చేరుకోలేక చాలా రకాల బాధపడుతున్నారని, బస్సు సౌకర్యం కోసం విద్యార్థులు ప్రతిరోజు రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన నడవాల్సి వస్తుందని అన్నారు. అంతేకాక కొంతమంది ఆడపిల్లల తల్లిదండ్రులు బస్సు సౌకర్యం లేక వారిని ఉన్నత చదువులకు దూరం చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆర్టీసీ అధికారులు స్పందించి త్వరలో ఈ సమస్యను తీరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంబాబు, బుచ్చన్న, వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సంక్షేమం కోసం కృషి చేస్తా ..

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మీరు చేసే సేవ సమాజానికి ఎంతో గొప్పది అని, మీరు సమాజాన్ని ప్రభావితం చేసే ప్రధాన భూమిక పాత్రలో మీరు నేడు ఉన్నారు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్వాడ మండల కేంద్రము లో మండల జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్ర ్మంలో పాల్గొని మాట్లాడారు. మీ సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం లో ఇప్పుడు ప్రజల పాలన ప్రారంభమైంది అని, మేము పాలకులము కాదు, సేవకులము అని ఆయన అన్నారు. ప్రధాన సేవకుడిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రజలకు అవసరాలు తెలిసిన నాయకు డు అని ఆయన అన్నారు. హన్వాడ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకొందాం అని ఆయన చెప్పారు. ప్రధానంగా విద్య వైద్యం పరంగా అభివృద్ధి చేసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన చెప్పారు. ప్రజల సమస్యల్ని అన్ని రకాలు గా పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, అలాగే వ్యవసాయ ఆధారిత గ్రామాల్లో చెక్ డ్యాం లను నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రీ ఆర్గనైజేషన్ లో భాగంగా వేపూర్ గ్రామాన్ని మండల కేంద్రముగా ఏర్పాటు చేస్తాం అని ఆయన తెలిపారు. అలాగే ప్రతి గ్రామానికి, ప్రతి తాండాకి రవాణా సౌకర్యాలు మెరుగు పరచడానికి రోడ్ నిర్మాణం చేయి స్తాం అని ఆయన తెలిపారు. విద్య కోసం ఈ సారి బడ్జెట్ లో అధిక శాతం నిధులు హెచ్చిస్తాం అని ఆయన చెప్పారు. అలాగే అవసరమైన విధంగా కమ్యూ నిటీ హాలుల నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. హన్వాడ మండలంలోని గ్రామాలలోని సమస్యలు తన దృష్టికి తీసుకొని రావాలని జర్నలిస్టు మిత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, కృష్ణయ్య, నర్సింహులు, మోహన్, సత్యయ్య, టంకర కృష్ణయ్య యాదవ్ పాల్గొన్నారు

# పార్టీకి పని చేయని వారికి పదవులా

### - పరిగి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నియామకం పై రాద్ధాంతం
### - అధిష్టాన్ని తప్పుదోవ పట్టించడం సరికాదు సీనియర్ నాయకుల ఆగ్రహం

**మహ్మదాబాద్ మేజర్‌న్యూస్ :** ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీకి పనిచేసి జెండా మోసిన కార్యకర్తలు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వకుండా ఎన్నికల చివరి వరకు టిఆర్ఎస్ లో పనిచేసిన వారికి పదవులు ఇవ్వడం ఎంతవరకు స సమాజనమని ఆగ్రహం వ్యక్తం పరుస్తున్నారు గండేడు మండల లింగయ్య పల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య కు తాలూకా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా దోమ వెంకటేష్ కు నియమాక పత్రం ఇవ్వడం తగదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత లక్ష్మారెడ్డి ఆసి రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసి బాలయ్య ఎస్టీ సెల్ నాయకులు టీకా పాల్గొణ ముకుందం జూలపల్లి నారాయణ లు తీవ్ర అగ్రహం వ్యక్తపరిచారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎన్నో కష్టాలను భరిస్తూ ప్రజలకు సేవ చేసిన కార్యకర్తలను వదిలి పనిచేయని వారికి పటం కట్టడం వల్ల బీసీ వర్గ ఇతర నాయకుల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని దీనివల్ల రానున్న ఎన్నికల్లో పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు ఎన్నికల రాత్రి%శీ%బళ్ళు కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి పార్టీ పదవులు ఇవ్వాలని కానీ గెలిచిన అభ్యర్థిని చూసి అవకాశాన్ని బట్టి రంగులు మార్చి పార్టీలో చేరడం విడ్డురంగా ఉందన్నారు పార్టీలో పని చేయని వారిని కొందరు నాయకులు వెనకేసుకుని వత్తాసు పలుకుతూ అధిష్ఠానికి తెలియకుండా పదవులు కట్ట బెడుతున్నారని అగ్రహం వ్యక్తపరిచారు మండలంలో ఎన్నో ఏళ్లుగా పనిచేసిన బీసీ నాయకులను వదిలి బిఆర్ఎస్ లో పనిచేసిన వారికి పదవులు ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. దీనిపై అధిష్టానం

# పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### - ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ 7,750 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు. విద్యార్థులు స్కాలర్షిప్‌లపై ఆధారపడి చదువుతున్నారని అన్నారు. స్కాలర్షిప్ విడుదల కానందువలన విద్యార్థులు ఉన్నత చదువులు చదవడం లేదని వారు తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బిసి మహిళ కళాశాల హాస్టల్ అదనంగా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ఒకటే కళాశాల హాస్టల్ ఉన్నందున విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలో ఉన్నటువంటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము 3500 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలో ఏ మాత్రం కనీసమైన మౌలిక వసతులు. టైలర్స్ లేవని ఆరోపించారు. తక్షణమే ఈ సమస్యలపై కృషి చేసి సమస్యలు పరిష్కరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు ఈశ్వర్, నందు, రాము, భాను, తదితరులు పాల్గొన్నారు.